


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

శుక్రవారం 30 మే 2025   4 పేజీలు




### జోరుగా మొరం,మట్టి

# అక్రమ తవ్వకాలు

## - మామూళ్ళ మత్తులో అధికారులు



**సూర్య కమ్మర్ పల్లి**

కమ్మర్ పల్లి మండల కేంద్రంతో పాటు చుట్టూ పక్కల గ్రామాల్లో మొరం,మట్టి త్రవ్వకాలుజోరుగా అనుమతులు లేకుండా మండలంలోని చౌట్ పల్లి,దొమ్మర్ చౌడ్ తాండ, నర్సాపూర్, కొనపూర్,కొత్తపల్లె, అమిర్ నగర్,బషీరాబాద్ కాడి చెరువు,ఉప్లూర్, కొనసాముందర్, హాసా కొత్తూర్ మిగితా గ్రామాలలో జోరుగా అధికారుల అండద ండలతో అక్రమ మొరం, చెరువులలో మట్టి తవ్వకాలు జోరుగా కొనసాగుతున్నాయి.సహజ వనరులు ధ్వంసం అవుతున్నాయి, గ్రామల్లో ఊర చెరువులో మట్టిని,మొరన్ని ఇష్ట రాజ్యాంగ పెద్ద బావిలా తవ్వుకుంటూ అనుమతులు లేకుండానే అక్రమ రవాణా జరుతున్న పట్టించుకునే అధికారి నాదుడే కరువు .ఒక ట్రాక్టర్ మొరం,మట్టి రూ. 1000 నుంచి రూ.1500 కి వసూలు చేస్తు న్నారు. ప్రతిరోజు కొన్ని వందల ట్రిప్పుల (మిగతా 2లో)



### ప్రజా సంక్షేమమే

# ప్రభుత్వ లక్ష్యం

**సూర్య - బాన్సువాడ**

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలతో ప్రజలకు చేయూతనిస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణ రావు అన్నారు. గురువారం బాన్సువాడలో బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాల మహిళా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల అవగాహన సదస్సు ఏర్పాటుచేసి , ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రా లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరూ త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు. పేద వాళ్లకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్వంత ఇంటి స్థలం ఉంటే 5 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తున్నదన్నారు. రాష్ట్రం లోని మహిళల సంక్షేమం కోసం ఆర్టీసీ లో ఉచిత రవాణా సౌకర్యం కల్పించి ందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూ. లకే వంట గ్యాస్ సిలెండర్, సన్న బియ్యం, రుణ మాఫీ పథకాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తున్న దన్నారు. 8 లక్షల కోట్ల అప్పు ఉన్నప్పటికీ ప్రతీ నెల 6500 కోట్ల వడ్డీ చెల్లిస్తూ ప్రభుత్వం పేద వర్గాల (మిగతా 2లో)



### రైస్ మిల్లులలో

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

## - ధాన్యం బస్తాల దిగుమతి,మిల్లింగ్ ప్రక్రియల పరిశీలన

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా కేంద్రానికి సమీపంలో గల అర్సపల్లి,ఖానాపూర్,సారంగాపూర్ ప్రాంతాలలోని రైస్ మిల్లులను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు గురు వారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు.అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి అర్సపల్లిలోని రుద్రా రైస్ మిల్లును,ఖానాపూర్ లోని ఎల్.జీ ఆగ్రో ఇండస్ట్రీస్, వీరభద్ర రైస్ మిల్లు,సారంగాపూర్ లోని అనూ ఫుడ్స్ రైస్ మిల్లులను సందర్శించారు. ఆయా మిల్లులకు కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లారీల ధాన్యం పంపించారు,వాటిని దిగుమతి చేసుకున్నారా, ఎంత పరి మాణంలో మిల్లింగ్ జరిపారు.మిల్లింగ్ చేసిన బియ్యాన్ని ఎలా భద్రపరుస్తున్నారు తదితర అంశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపారు. మిల్లుల వద్ద ఏమైనా తరుగు తీస్తున్నారా అని కలెక్టర్ ఆరా తీశారు. ముంద స్తుగానే రుతు పవనాల ప్రవేశంతో వర్షాలు కురుస్తు న్నందున ధాన్యాన్ని వెంటదివెంట దిగుమతి చేసు కోవాలని మిల్లర్లకు సూచించారు. ధాన్యం నిల్వలను సకాలంలో దించుకోకపోతే వర్షాల వల్ల తడిపోయే ప్రమాదం (మిగతా 2లో)



### ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడమే

# పోలీసుల ముఖ్య ధ్యేయం

## - రాష్ట్ర డీజిపి జితేందర్ రెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రజలు ఎల్లప్పుడూ శాంతి భద్రతలతో కూడిన సమా జాన్ని కోరుకుంటారు. ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడమే పోలీసుల లక్ష్యం అని రాష్ట్ర డిజిపి జితేందర్ రెడ్డి అన్నారు. ప్రజల ద్వారానే ముందస్తు సమాచారాన్ని సేకరిస్తూ ఉండాలి. తద్వారా నేరాల నియంత్రణ, ఛేదన చేయవచ్చు పాత నేరస్తులే తరచూ నేరాలకు పాల్పడుతున్నారు. వారి ప్రతీ కదలికపై నిఘా ఉంచాలి. రోడ్డు ప్రమాదాల, సైబర్ నేరలపై ప్రజలకు అవగాహాన కల్పిస్తూ వారి విలువైన ప్రాణాలను, డబ్బును కాపాడాల్సిన



భాద్యత పోలీసులదే వాహణాలపై పెండింగ్ చలన్స్ అందరూ (మిగతా 2లో)



# రాబోవు స్థానిక సంస్థలఎన్నికలలో కాంగ్రెస్‌ను గెలిపించాలి

## - పార్టీ జెండామోసిన వారికి పదవులు - ఎంత ఖర్చయినా ప్యాకేజీ 22 పూర్తి చేస్తాం

## - కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు

**సూర్యకామారెడ్డి: జిల్లా ప్రతినిధి**

కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా కామారెడ్డి జిల్లాకు సాగునీరు అందించే ప్యాకేజీ 22 పథకానికి ఎన్ని కోట్లు ఖర్చు అయిన పూర్తి చేస్తామని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ జిల్లా కేంద్రంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో మంత్రి జూపల్లి మాట్లాడారు. ప్యాకేజీ 22 నిధుల కోసం రాష్ట్ర మంత్రులను, ఇరిగేషన్ మంత్రిని కలిసి షబ్బీర్ విన్నవించారని రాష్ట్ర మంత్రి జూపల్లి చెప్పారు. ప్యాకేజీ 22 పథకం కోసం మరో 3 ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉంటుందని మంత్రి చెప్పారు. ఇందుకోసం అవసరపడే నిధులను మంజూరు చేసి ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. రాబోవు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కార్యకర్తలను మంత్రి కోరారు. సమావేశంలో ప్రభుత్వం సలహాదారులు షబ్బీర్ అలీ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, కాంగ్రెస్ ఇన్చార్జీలు సత్యనారాయణ వేణుగోపాల్ యాదవ్ పాల్గొన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని పదవుల



కోసం పాకులాడవద్దన్నారు. పార్టీ జండా మోసిన వారికి పదవులు వస్తాయన్నారు. జై బాపు, భీమ్, జై సంవిదాన్ కార్యక్రమాలను ప్రజలకు తీసుకెళ్లాలని మంత్రి సూచించారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. ఒక నియోజకవర్గానికి 10 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని మంత్రి జూపల్లి చెప్పారు. రహ(్రావు పహాల్గావ్ లో ఉగ్రవాదులు అమాయకులను చంపివేస్తే కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతు ఇచ్చిందని కానీ బిజెపి మోడీ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మోడీ మాట విని సైనికుల, దేశ ప్రజల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీశారని, యుద్ధం విరమించారని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు. 1971 లో స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ పాకిస్తాన్ పై యుద్ధం చేసి బంగ్లాదేశ్ ప్రజానీకానికి విముక్తి కల్పించిందని,95 వేల మంది పాకిస్తాన్ సైనికులను నిర్బంధించిందని గుర్తు చేశారు. మన దేశం అంతర్గత వ్యవహారాలలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జోక్యం పట్ల రాష్ట్ర మంత్రి విమర్శించారు. ఆపరేషన్ సిందూర్ ను సగంలో నిలిపివేశారని రాష్ట్ర మంత్రి విమర్శించారు. భూ భారతి పథకం ద్వారా రైతులకు భూ సమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు. జాతీయ కాంగ్రెస్ ఆదేశాల మేరకు గ్రామ, మండల, బ్లాక్ కమిటీల ఏర్పాటుకు కార్యకర్తలు సహకరించాలని మంత్రి కోరారు. డబుల్ బెడ్రూం పేరుతో, కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కెసిఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వం వేల కోట్లు దోచుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం చేయాలని చిన్న చిన్న విభేదాలతో పార్టీ ఐక్యమత్యాన్ని చెడగొట్టవద్దాన్నారు. కొందరు బిజెపి ప్రజాప్రతినిధులు కామారెడ్డి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అభివృద్ధికి సహకరించడం లేదని కామారెడ్డి ప్రాంత అభివృద్ధిని అడ్డుకోవడానికి పోటీపడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ విమర్శించారు.

# జోరుగా మొరం,మట్టి అక్రమ తవ్వకాలు

(మొదటి పేజి తరువాయి)

మొరం,మట్టి ట్రాక్టర్లు నడుస్తున్నాయి. ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు. ఎక్కడపడితే అక్కడ అక్రమ తవ్వకాలు రావణాలు జోరుగా సాగుతున్నాయి. మైనింగ్,రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు మామూళ్ల మత్తులో నిద్రలో జోగుతున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.అనుమతులు లేకుండా యదేచ్ఛగా అక్రమ మొరం, చెరువుల్లో మట్టి త్రవ్వకాలు జరుగుతున్న సంబంధిత అధికారులకు సమాచారం అందిన పట్టించుకోకపోవడంతో చూసి చూడనట్లు వ్యవహరించడంతో పలు అనుమానాలకు దారితీస్తుంది. అనుమతులు లేని మొరం తవ్వకాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోంది.ప్రభుత్వ ఆదాయానికి లక్షల్లో ఆర్థిక నష్టం వాటిల్లుతోంది.ప్రొద్దున మధ్యాహ్నం రాత్రింబవళ్లు అని తేడా లేకుండా భారీ వాహనాల్లో 10, 12 టైర్ల పెద్ద టిప్పర్ల వాహనాల్లో మొరం తరలిస్తుండడంతో రహదారులు, ఊరిలో ఉన్న సీసీ రోడ్డులు సైతం దెబ్బతింటున్నాయి.అనుమతుల విషయమై అక్రమ మొరం దందా వ్యాపారులను అడగగా అధికారులకు ప్రతి నెల మాముళ్ళు అందజేస్తున్నామని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులకు ఈ విషయం తెలిసిన ప్రజలు ఫోన్ చేసి చెప్పిన స్పందించడం లేదని గ్రామ ప్రజల నుంచి పలు విమర్శలు వెళ్ళు వెత్తుతున్నాయి.

# ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడమే పోలీసుల ముఖ్య ధ్యేయం

(మొదటి పేజి తరువాయి)

చెల్లించవలసిందే. నేరస్తులపై కఠినంగా వ్యవహరించడం, బాధితులకు అండగా నిలవడం పోలీసింగ్ ప్రతీగ్రేవ్ కేసును జిల్లా యస్పి గారు మానిటర్ చేస్తూ, నేరస్తుడికి కచ్చితముగా శిక్ష పడే విధంగా కేసు విచారణ పర్సనల్ గా చూడటం ప్రశంసనీయం.క

ామారెడ్డి జిల్లా పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది శాంతి భద్రతల గురించి అద్భుతంగా పనిచేస్తున్నారు. %జజు×=% ద్వారా మొబైల్ రికవరీలలో రాష్ట్రంలోని జిల్లాలలో కమిషనేంట్లను మినహాయిస్తే, కామారెడ్డి జిల్లా ప్రథమ స్థానం అభినందనీయం.తెలంగాణ పోలీసు శాఖ దేశములోనే సాంకేతికత ఉపయోగములో ప్రథమ స్థానంలో ఉందని తెలిపినారు. ముందుగా పోలీసు గౌరవ వందనం స్వీకరించిన తర్వాత జిల్లాల పోలీసు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. తదుపరి కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహి ంచారు. ఈ సమావేశంలో ముందుగా జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర జిల్లాలో శాంతి భద్రతల నిర్వహణ, ప్రాధాన్యమైన కేసులు, మరియు నేరాల పరిశీలన, ప్రజలకు అందించిన సేవలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా



వివరించారు. ఈ ప్రజెంటేషన్ లో జిల్లాలో ఎదుర్కొంటున్న ప్రత్యేక సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలు జిల్లా పోలీసులు ప్రదర్శించిన ప్రతిభలను ప్రస్తావించారు.డీజీపీ ప్రతి సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ డివిసనల్ అధికారులతో ప్రత్యేకంగా చర్చించి వారి ఏరియాలో జరుగతున్న నేరాలు ఎదుర్కొంటున్న సవాళ్లను ముఖ్యమైన కేసుల వివరాలు, వాటి పురోగతి నేరాల నివారణకు చేపట్టిన చర్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ... పోలీసు శాఖ యొక్క ప్రధాన లక్ష్యం ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడం అని స్పష్టం చేశారు. ప్రజలలో వారు సురక్షితంగా ఉన్నాము అన్న భావన కలిగేలా పోలీసింగ్ జరగాలని ఆయన సూచించారు. ప్రజల అభిప్రాయాలు, సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండటం ద్వారా వారి సమస్యలకు పరిష్కార మార్గాలు చూపడమే కాకుండా నేరాలుకూడా తగ్గించవచ్చు అని తెలిపారు. అదే విధముగా ప్రతి కేసులో సమర్థమంతమైన మరియు నిష్పక్షపాత దర్యాప్తు జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నప్పుడే ప్రజల నమ్మకాన్ని పెంపొందిచవచ్చని అన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు హై వే అథారిటీ, రవాణా శాఖ వారితో సమన్వయం చేసుకుంటూ ప్రివెంటివ్ చర్యలు, ట్రాపిక్ నియమాల పై మరియు సైబర్ నేరాలపట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయమని కొనియాడారు. ఏదైనా నేరం జరిగాక చర్యలు తీసుకునే కంటే జరుగక ముందే ముందస్తు సమాచారం తో నేరాలను ప్రివెంటివ్ చెయ్యాలని, తరచు ప్రాపర్టీ నేరాలకు పాల్పడే వారే మరలా నేరాలు చేస్తున్నారు. కావున వారి పై నిరంతర నిఘా ఉండాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో చంద్రశేఖర్ రెడ్డి ఐపీస్ మల్టీ జోన్-1 ఐజిప జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పి శ్రీ యం. రాజేష్ చంద్ర నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి అదనపు ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి , డిఎస్పిలు శ్రీనివాస్ రావు , విఠల్ రెడ్డి , యాకూబ్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# రైస్ మిల్లులలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

(మొదటి పేజి తరువాయి)

ఉంటుందన్నారు. ఇప్పటికే 90 శాతానికి పైగా ధాన్యం సేకరణ ప్రక్రియ పూర్తయ్యిందని, చివరి దశలో మిగిలిన ధాన్యం నిల్వలను కూడా సకాలంలో దిగుమతి చేసుకుని సామర్థ్యం మేరకు పూర్తి స్థాయిలో మిల్లింగ్ చేయాలని హితవు పలికారు.మిల్లింగ్ చేసిన బియ్యాన్ని జాగ్రత్తగా భద్రపర్చాలని సూచించారు.మిల్లుల వద్ద ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునే విషయంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి ఉన్నారు.

## పోయినది

SRO అర్మూర్ పరిధిలో తుమ్మల సరోజ w/o పోశెట్టి D. no 364/1983 మరియు తుమ్మల పోశెట్టి w/o నడుకుడా D. no 63/1985 పేరుపై గల లింక్ డాక్యుమెంట్స్ పోయినవి ఎవరికైనా దొరికిన సంప్రదించగలరని ప్రార్థన:

**Thummala Prem**
**H. no 11-1-665**
**chandra shekar Colony**
**Nzb 9908267288**

## గమనిక

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే దృఢ సంకల్పంతో మహిళలకు ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి అద్దె చెల్లిస్తున్నారని, పెట్రోల్ బంక్ లను, సోలార్ పవర్ యూనిట్లను మంజూరు చేస్తున్నామన్నారు. రాజీవ్ యువ వికాసం పథకానికి 8 వేల కోట్లతో పథకాన్ని ప్రారంభించడం జరుగుతు న్నదని తెలిపారు. పిల్లలు పక్కదారి పట్టకుండా భద్రంగా చూసుకోవాలని, గంజాయి వంటి మత్తు పదార్థాలకు వ్యసనం కాకుండా తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలన్నారు. రాష్ట్ర వ్యవసాయ సలహాదారులుబాన్సువాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై అవగాహన కల్పించామని, ప్రతీ నియోజక వర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరుగుతున్నదని తెలిపారు. మంజూరు అయిన లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. బీర్కూర్ మండలంలో 370, నసురుల్లాబాద్ మండలంలో 374 మందికి ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, ప్రభు త్వ ప్రతిష్టాత్మక పథకం ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు వెంటనే నిర్మిం చుకొని దశల వారీగా 5 లక్షలు పొందాలని తెలిపారు. నిరుపేద మహి ళలకు ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇండ్ల నిర్మాణానికి కావలసిన స్టీల్, సిమెంట్ ముడిసరుకు మండల ధరల నియంత్రణ కమి టీలను వేయడం జరిగిందన్నారు. ఇసుక ఉచితంగా పొందవచ్చని కాని రవాణా, లేబర్ ఖర్చులు లబ్ధిదారుడు చెల్లించాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మంజూరు పత్రాలను మంత్రి అంద జేశారు. ఈ సమావేశంలో ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టీభి పై ప్రత్యేక అవగాహన

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణంలోని బ్యాంకింగ్ కార్మికులకు మరియు యూనియన్లకు టిబి వ్యాధి యొక్క జాగ్రత్తల గురించి టీవీ వ్యాధి ముక్త భారత్ లో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు అవగాహన సమావేశం నిర్వహించడం జరిగిందని సహాయ కార్మిక కమిషనర్ ఎం కోటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు కార్మికుల్లో ఎవరైనా రెండు వారాల కన్నా ఎక్కువగా దగ్గుతో గాని జ్వరంతో గాని చాతిలో నొప్పితో గాని కెమడతో రక్తం గాని వచ్చినచో టీబీ వ్యాధి లక్షణాలు కావచ్చు అని కావున దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గానీ లేదా మీ వద్దకు వచ్చే ఆశ వర్కర్స్ కు తెలిపినట్లైతే తగిన పరీక్షలు చేస్తారు పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేపడుతాయి వ్యాధి నిర్ధారణ అయితే తగిన మందులు పూర్తిగా ఉచితంగా ఇవ్వబడతాయి ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ శ్రీమతి సరూప పాల్గొన్నారు ఏ విధంగా టీవీ పరీక్షలు చేస్తారో కార్మికులకు తెలియజేశారు ప్రతి కార్మికుల అవగాహనతో ఇతర కార్మికులకు తెలిపాలని మరి యాజమాన్యం ముణీలకు తెలిపి ప్రతి గ్రామంలో ఉన్నటువంటి బీడీ కార్మికులకు తెలియజేయాలని టీవీ వ్యాధి లేని భారతం అభివృద్ధి చేయాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

# ఎంపీ అర్వింద్ చొరవతో ఈ విద్యా సంవత్సరం నుండే నవోదయ తరగతులు ప్రారంభం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో నిజామాబాద్ మరియు జగిత్యాల జిల్లాల్లో రెండు జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. కాగా ఇటీవల నిజామాబాద్ ఎంపీ అర్వింద్, ఎట్టి పరిస్థితుల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించాలని నవోదయ అధికారులను ఆదేశించారు. దీంట్లో భాగంగా విద్యాలయాల శాశ్వత మరియు తాత్కాలిక స్థలాలకు సంబంధించి అవసరమైన చర్యలు ప్రారంభించాలని నవోదయ విద్యాలయ సమితి డిప్యూటీ కమిషనర్ గోపాలకృష్ణ లేఖ రాశారు.జగిత్యాల జిల్లాలో శాశ్వత భవన నిర్మాణానికి కోరుట్ల మండలం శివారులో గల సర్వేనెంబర్ 923 లో మరియు తాత్కాలిక వసతి కొరకు కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్టలో గల బీసీ హాస్టల్ అగ్రికల్చర్ కాలేజ్ మరియు సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ ఎంపిక చేయబడ్డాయని ఆయన లేఖలో పేర్కొన్నారు. జిల్లా అధికారుల తో సమన్వయం చేసుకొని ఎలాంటి వివాదాలు లేని కోరుట్ల శివారులోని 30 ఎకరాల భూమి నవోదయ విద్యాలయ సమితి పేరుపై బదలాయింపు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా శాశ్వత మరియు తాత్కాలిక భవనా ల్లో రోడ్లు, నీరు విద్యుత్ మరియు టెలికమ్యూని కేషన్ లాంటి



ప్రాథమిక సౌకర్యాలు అందుబాటు లో ఉండేలా చూసుకోవాలని లేఖలో ఆయన పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి విద్యా సంస్థ తాత్కాలిక భవనం లో ప్రారంభమ య్యేందుకు అవసర మైన మరమ్మతుల పనుల స్థితిపై నివేదిక అందజేయాలని జవహర్ నవోదయ విద్యాలయ చొప్పదండి (కరీంనగర్) ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. కాగా నవోదయ విద్యాసంస్థను మంజూరు చేయడంతో పాటు ఈ సంవత్సరం నుండే తరగతులు ప్రారంభమయ్యే లా చొరవ తీసుకోవ డం పట్ల జిల్లా ప్రజలు ఎంపీ అర్వింద్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

# టీజేఎఫ్ గోడపత్రుల ఆవిష్కరణ

**సూర్య- బాన్సువాడరూరల్**

టీజేఎఫ్ రజోత్సవాలను పురస్కరించుకొని ఆ సంఘ నాయకులు గురువారం బాన్సువాడ ఆర్ అండ్ బి అతిథి గృహంలో గోడపత్రులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో 25 సంవత్సరాల క్రితం తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం టీజేఫ్ స్థాపించబడిందన్నారు. తెలంగాణ ఉద్యమకారులతో మమేకమై, తమ గొంతు వినిపించి, సబ్బండ వర్ణాల తెలంగాణ వాదులకు అండగా నిలిచిందన్నారు.మే 31 శనివారం ఉదయం 10 గంటలకు నెక్లెస్ రోడ్, జలవిహార్, హైదరాబాద్ మహానగరంలో టీ జె ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు, పూర్వ తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్, అల్లం నారాయణ నాయకత్వంలో రజతోత్సవ సంబరాల సభ నిర్వహిస్తున్నారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం



మొదటిసారిగా ప్రెస్ అకాడమీ ఛైర్మన్గా ఎన్నికైన అల్లం నారాయణ 100 కోట్ల నిధులను బ్యాంకులో జమ చేసి దాని ద్వారా వచ్చే ఆదాయంతో జర్నలిస్టుల సంక్షేమానికి నిధులు కేటాయించి , జర్నలిస్టుల అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. కరోనా సమయంలో ఒక్కో జర్నలిస్టుకి 20వేల రూపాయల ఆర్థిక సాయం అందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. నూతన ప్రెస్ అకాడమీ భవనం నిర్మాణం తోపాటు మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు లక్ష రూపాయల ఆర్థిక సాయంతో పాటు నెలవారి పింఛన్, వారి కుటుంబ సభ్యుల లో చదువుకునే పిల్లలకు ఆర్థిక సాయం చేయడం లాంటి ఎన్నో విశేష సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు.జర్నలిస్టుల నైతిక విలువలు, హక్కుల సాధన కొరకు అహర్నిశలు కృషి చేసిన ఏకైక సంస్థ టీజేఎఫ్ అని అన్నారు. తెలంగాణ ప్రాంతం తో పాటు బాన్సువాడ నియోజకవర్గం లోని అన్ని మండలాల, పట్టణాల జర్నలిస్టులు సకాలంలో పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టియుడబ్ల్యూ టి జేఎఫ్ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబిలి పూర్ రాజు, టెంజు కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది సాయిగౌడ్ జిల్లా ప్రతినిధులు వై.వి. ప్రసాద్ , గాంధారి పండరి గౌడ్, జాడే గోపాల్, సత్యం జోషి ,పంతులు నరేష్ ,పిట్ల ప్రచేతన్, శీలం కోటి మహేష్, గడ్డమీది సతీష్ గౌడ్, దేశాయిపేట్ రవి గౌడ్ తదితరులు, పాల్గొన్నారు.

## కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరాలి

**- ఎమ్మెల్సీ బలుమూరు వెంకట్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



రాబోయే నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో నిజామాబాద్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరేల ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్సీ బలుమూరు వెంకట్ పిలుపునిచ్చారు. నగరంలోని 25వ డివిజన్ గోన రెడ్డి కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించిన 6,7,8, 22,23,24,25,26,28,45,50 డివిజన్లకు సంబంధించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.నగరంలో గతంలో ఉన్న ప్రభుత్వాల హయాంలో జరగని అభివృద్ధి ఈ 18 నెలల్లో జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ పదవులను పార్టీ కొరకు కష్టపడిన వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు.గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఏ డివిజన్లో ఎన్ని ఓట్లు వచ్చాయో దాని ప్రకారమే పార్టీలో పదవులు ఉంటాయన్నారు.పార్టీ బలహీనంగా ఉందని నేతలు ఎవరు చెప్పవద్దని నేతల తీరు వల్లే పార్టీ బలహీన పడిందని అనుకోవాల్సి ఉంటుందన్నారు.ఈ సమావేశంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.

## గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి ఎస్సై

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ అన్నారు. గురువారం మండలం లోని మర్పల్లి గ్రామంలో నూతనం గా నాలుగు సీసీ టీవీ కెమెరాలను గ్రామస్తులంతా కలిసి ఏర్పాటు చేసుకున్నారు.సీసీ టీవీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఉండడం వల్ల గ్రామాల్లో జరిగే దొంగతనాలను ఇతర సంఘటనలను సులువుగా తెలుసుకోవచ్చు అన్నారు. మిగత గ్రామాల ప్రజలు సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామాల్లో సిసి కెమెరాలు ఉండడం వల్ల దొంగ తనాలు నివారించడం సులువుగా ఉంటుందన్నారు.శాంతి భద్రతల విషయంలో సిసి టీవీలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయి అన్నారు. కొన్ని గ్రామాల్లో ఇది వరకు సీసీ కెమెరాలు పెట్టినా వాటిలో కొన్ని పనిచేయడం లేదని వాటిని ఆయా గ్రామాల పెద్దలు,ప్రజలు ముందుకు వచ్చి బాగు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శ్యామ్, మర్పల్లి రాములు, ధర్మయ్య, పరశ రాములు, నారాయణ, లింగయ్య లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేసిన ఎస్ఐ బొజ్జ మహేష్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్ గ్రామ శివారులో పామాయిల్ తోటలో గల ఫామ్ హౌస్ లో పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం ఎస్సై బొజ్జా మహేష్ సిబ్బందితో దాడి చేసి పేకాట ఆడుతున్న ఐదుగురిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు తెలిపారు వారి వద్ద నుంచి 7400 రూపాయలు అలాగే 3 బైకులు ఐదు మొబైల్స్ స్వాధీనం చేసుకుని. పేకాట ఆడిన ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నేడు జిలుగు జనుము విత్తనాల పంపిణీ

**సూర్య దోమకొండ**

దోమకొండ మండల కేంద్రంలో ముత్యంపేట గ్రామపంచాయతీలో గురువారం జిలుగు జనుము విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు ఏవో ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దోమకొండ సొసైటీకి 30 క్వింటాళ్ల జిలుగు 20 కింటల్లా జనుము ముత్యంపేట సహకార సంఘానికి 30 క్వింటాల్ల జిలుగు 20 కింటలాల జనుము 50% సబ్సిడీతో అందిస్తామన్నారు ఉదయం తొమ్మిది గంటల నుండి దోమకొండ రైతు వేదిక ముత్యంపేట గ్రామపం చాయతీలో ఏఈఓ వద్ద పర్మిట్ తీసుకొని ఆయా సహకార సంఘాల వద్ద సమర్పించి విత్తనాలను తీసుకోవాలని ఆయన సూచించారు.

## ఫాంపండ్ పనులను పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని ఎల్లమ్మ తండా పంచాయతీ పరిధిలోని గాంధీ నగర్ లో గురువారం ఫాంపండ్ పనులను ఎంపీడీవో నరేష్ పరిశీలించారు.రైతు బాబు వ్యవసాయ పొలంలో ఫాంపండ్ పనులను ఉపాధి హామీ కూలీలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.300 రూపాయలు పడేటట్లు పనిచేయాలని కూలీలకు సూచించారు.కూలీల మస్టర్లను పరిశీలించారు.వీరి వెంట ఈసి ముస్త్యాల పెద్ది రాజు,పంచాయతీ కార్యదర్శి మమత,టెక్నికల్ అసిస్టెంట్లు అమరేందర్ రెడ్డి,గణేష్, వినోద్,ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు సాయన్న ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో కేంద్ర బృందం పర్యటన

**సూర్య- నవీపేట్**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు తీరు వాటి ప్రయోజనాలు ప్రజలను అడిగి తెలుసుకునేందుకు నలుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం మండలంలో గురువారం పర్యటించారు. జన్నేపల్లి, అబ్బాపూర్ (ఎం) గ్రామాలలో వైద్యులు, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్ తో కలిసి పరిశీలించారు. జన్నేపల్లి, అబ్బాపూర్ (ఎం) గ్రామాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వైద్య సేవలు తీరును నలుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం ఇంటింటికి వెళ్లి గర్భవతులు, పిల్లల తల్లులకు అందుతున్న వైద్య సేవలు, వ్యాక్సినేషన్, ఆయుష్మాన్ భారత్ తో పాటు వివిధ సేవలు ఎలా అందుతున్నాయని అలాగే ఆరు నెలల క్రితం ఆపరేషన్ అయిన అన్నెల్ దాస్ సాయిలు దగ్గరకు వెళ్లి ఆరోగ్యశ్రీ సేవలు వర్తించాయా ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట డాక్టర్ శిల్ప, సంతోష్, కిషన్, ఏపీఎం భూమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు దారులకు మూడు నెలల సన్న బియ్యం

**- తాసిల్దార్ ప్రేమ్ కుమార్**

**సూర్య ఎల్లారెడ్డి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు దారులందరికీ, జూన్ 1వ తారీకు నుండి, (3) నెలలకు సంబందించిన సన్నబియ్యం కోటా జూన్ ,జూలై, ఆగస్టు, నెలలకు సరిపడా సన్న బియ్యం కోటా రేషన్ షాపుల ద్వారా ఒకేసారి పంపిణీ చేస్తోందని గురువారం తహసిల్దార్ ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.. రేషన్ కార్డు హోల్డర్స్ వారికి 3 నెలలకు సరిపడా రావాల్సిన కోటాను ఒకేసారి రేషన్ దుకాణాల ద్వారా పొందాలని ఆయన అన్నారు.

## నర్సరీ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

**సూర్య మాక్లూర్**



మండల కేంద్రంలో గల నర్సరీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కేంద్ర బృంద సభ్యులు పరిశీలించడం జరిగింది.నర్సరీలో గల మొక్కలను పరిశీలించిన అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అంది స్తున్న వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలను అందించాలన్నారు.వైద్య శాలలో పరికరాలను, ఆవరణలో పరిసరాలను పరిశీలించారు.కేంద్ర బృందం వెంబడి ఎంపీడీవో లక్ష్మారెడ్డి,ఐకేపీ ఏపీఎం అనిల్ కుమార్, విశ్వనాథ్, కార్యదర్శి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.